సిద్దిపేట జిల్లా కొమురవెల్లి ఆలయంలో వేసిన పెద్దపట్నం

వైభవంగా 'మల్లన్న' పెద్దపట్నం

చేర్యాల, మార్చి 9: కొమురవెల్లి మల్లికార్జునస్వామి క్షేత్రంలో శుక్రవారం అర్ధరాత్రి పెద్దపట్నం కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. శివరాత్రి సందర్భంగా ఒగ్గు పూజారులు పంచరంగులతో పెద్దపట్నం వేసి జానపద పాటలు పాడారు. లింగోద్భవ కాలం అర్ధరాత్రి 12 గంటలకు మల్లికార్జున స్వామికి మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం నిర్వహించారు. ఆలయ అర్చకులు ఉత్సవ విగ్రహాలను తీసుకువచ్చి పెద్దపట్నం దాటించారు. అనంతరం భక్తులు పట్నం దాటి స్వామి వారిని దర్శించుకున్నారు. కాగా మహారాష్ట్రకు చెందిన మల్లన్న భక్తులు కొమురవెల్లిలో మహారాష్ట్ర భవన్ నిర్మించుకునేందుకు శనివారం భూమిపూజ నిర్వహించారు.

• ఆలయంలోకి నాగేంద్రుడు

నిర్మల్ జిల్లా దస్తురాబాద్ మండలం గొడిసేర్యాల శ్రీరాజరాజేశ్వరస్వామి ఆలయ గర్భగుడిలో శుక్రవారం అర్ధరాత్రి నాగేంద్రుడు దర్శనమిచ్చాడు. గర్భగుడిలో పుట్ట ఉండగా.. ఏటా మూడు, నాలుగుసార్లు కనిపిస్తుంది. తాజాగా శుక్రవారం రాత్రి శివపార్వతుల కల్యాణం జరుగుతున్న సమయంలో నాగుపాము భక్తులకు దర్శనమిచ్చింది. గర్భగుడిలో శుక్రవారం రాత్రి 10.30 నుంచి శనివారం ఉదయం వరకు ఆలయ పరిసరాల్లో తిరుగుతూ కనిపించింది. గర్భగుడిలోని శివలింగం చుట్టూ ప్రదక్షిణలు చేసింది. – దస్తురాబాద్

బ్రహ్మోత్సవాల సందర్భంగా యాదగిరిగుట్ట ఆలయంలో ఏర్పాటు చేసిన లైటింగ్

రేపటి నుంచి యాదగిరీశుడి బ్రహ్మోత్సవాలు

యాదగిరిగుట్ట, మార్చి 9: యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో వార్షిక బ్రహ్మోత్సవాలు ఈ నెల 11నుంచి 21వరకు వైభవంగా నిర్వహించనున్నారు. ఈ నెల 11న స్వస్తీవాచనం, అంకురారోపణం, విశ్వక్సేరాధన, రక్షాబంధనంతో బ్రహ్మోత్సవాలు ప్రారంభమవుతాయి. 21న అష్టోత్తర శతఘటాభిషేకం, డోలోత్సవంతో ఉత్సవాలు సంపూర్ణం కానున్నాయి. కాగా 17న ఎదుర్కోలు, 18న స్వామి వారి తిరు కల్యాణోత్సవం, 19న దివ్య విమాన రథోత్సవం, 20న మహాపూర్ణాహుతి, చక్రతీర్థం నిర్వహించనున్నారు. పదిరోజులు సాగే ఈ ఉత్సవాలకు అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. 18న ప్రధానాలయ ఉత్తర ప్రాంతంలోని వాయుదిశలో నిర్మించిన లిప్టు, రథశాల ప్రాంతంలో కల్యాణోత్సవం నిర్వహించనున్నారు. బ్రహ్మోత్సవాల నేపథ్యంలో ఈ నెల 11 నుంచి 21వరకు నిత్య కల్యాణం, బ్రహ్మోత్సవం, సుదర్శన నారసింహ హోమం, మొక్కు సేవలను రద్దు చేయనున్నారు.

ఈ-పాస్‌లో దరఖాస్తుకు లేఖ రాస్తాం

- సీబీఎస్ఈ, ఐసీఎస్ఈ విద్యార్థులకు న్యాయం చేస్తాం
- విద్యార్థుల డాటా ఇవ్వాలని కేంద్రాన్ని కోరతాం
- పోస్ట్‌మెట్రిక్ స్కాలర్‌షిప్ వర్తింపజేసే దిశగా రాష్ట్ర ప్రభుత్వ చర్యలు

నమస్తే ఎఫెక్ట్

హైదరాబాద్, మార్చి 9 (నమస్తే తెలంగాణ): పోస్ట్‌మెట్రిక్ స్కాలర్‌షిప్ కోసం ఈ-పాస్‌లో దరఖాస్తు చేసుకోవడానికి వీలుగా సీబీఎస్ఈ, ఐసీఎస్ఈ బోర్డు ద్వారా పదోతరగతి పూర్తిచేసిన విద్యార్థుల డాటా ఇవ్వాలని కేంద్రాన్ని త్వరలో కోరనున్నట్టు రాష్ట్ర ప్రభుత్వం తెలిపింది. ఎస్సీ, ఎస్టీ, బీసీ విద్యార్థులు పోస్ట్‌మెట్రిక్ స్కాలర్‌షిప్ కోసం దరఖాస్తులు చేసుకునే క్రమంలో ఎదురైన కష్టాలపై 'నమస్తే తెలంగాణ'లో ప్రత్యేక కథకం ప్రచురితమయ్యింది. దీనిపై స్పందించిన రాష్ట్ర ప్రభుత్వం శనివారం వివరణ ఇచ్చింది. ఈ విషయాన్ని లేఖ ద్వారా కేంద్రం దృష్టికి తీసుకెళ్తామని పేర్కొన్నది. పోస్ట్‌మెట్రిక్ స్కాలర్ దరఖాస్తుల విషయంలో తెలంగాణ రాష్ట్ర ఎస్సెస్సీ బోర్డు జారీచేసిన పదోతరగతి సర్టిఫికెట్లనే ఈ-పాస్‌లో అనుమతిస్తున్నారు. సీబీఎస్ఈ, ఐసీఎస్ఈ బోర్డు నుంచి పదోతరగతి పూర్తిచేసిన విద్యార్థుల దరఖాస్తులు ఈ-పాస్ స్వీకరించడంలేదు. ఈ-పాస్ అనుమతి లేకుండా స్కాలర్‌షిప్ ఇవ్వరు. ఈ అంశంపై 'నమస్తే తెలంగాణ' వార్త ప్రచురించగా, రాష్ట్ర ప్రభుత్వం స్పందించి త్వరలోనే వారికి న్యాయం చేస్తామని హామీ ఇచ్చింది. రాష్ట్రంలో ఉన్న టెన్త్‌క్లాస్ బోర్డు మాదిరిగానే సీబీఎస్ఈ, ఐసీఎస్ఈ బోర్డుల నుంచి కూడా వివరాలు తెప్పించుకోవాల్సి ఉందని సంబంధిత అధికారులు చెప్పున్నారు. ఈ-పాస్ ద్వారా దరఖాస్తు చేసుకోవడానికి ఈ నెల 31 వరకు గడువు ఉన్న నేపథ్యంలో తమకు న్యాయం చేకూరేలా చర్యలు చేపట్టాలని విద్యార్థులు, తల్లిదండ్రులు కోరుతున్నారు.

ఔషధాలపై జీఎస్టీ ఎత్తివేయాలి

కరీంనగర్ విద్యానగర్, మార్చి 9 : ఔషధాలపై జీఎస్టీ ఎత్తి వేయాలని సీనియర్ వైద్యుడు ఎడవెల్లి విజయేందర్ రెడ్డి డిమాండ్ చేశారు. కరీంనగర్‌లోని పద్మశాలీ కల్యాణ మండపంలో తెలంగాణ మెడికల్, సేల్స్ రిప్రజెంటేటివ్స్ యూనియన్ ఐదో రాష్ట్ర మహాసభల మొదటి రోజు సమావేశాలను శనివారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. నాసిరకం మందులను అరికట్టాలని, ఆన్‌లైన్‌లో మందుల అమ్మకాలను నిషేధించాలని సూచించారు. ఇండియా ఇన్సూరెన్స్ ఎంప్లాయీస్ అసోసియేషన్ పూర్వ ప్రధాన కార్యదర్శి కే వేణుగోపాల్ మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను ఖండించారు. ఫెడరేషన్ ఆఫ్ మెడికల్ రిప్రజెంటేటివ్స్ అసోసియేషన్స్ ఆఫ్ ఇండియా అధ్యక్షుడు కే రమేశ్ సుందర్ మాట్లాడుతూ.. సేల్స్ ప్రమోషన్ ఎంప్లాయీస్ యాక్ట్-1976ను పరిరక్షించాలని, మెడికల్ రిప్రజెంటేటివ్స్‌కు చట్టబద్ధమైన పని విధానాలను కల్పించాలని కోరారు. ఇండియన్ మెడికల్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి జీ వెంకట్‌రెడ్డి, టీఎంఎస్ఆర్‌యూ జనరల్ సెక్రటరీ రాజు భట్ తదితరులు పాల్గొన్నారు.

కాబోయే తెలుగు టీచర్లకు టెట్ తంటా

- సంబంధం లేని సబ్జెక్టుల నుంచి ప్రశ్నలు
- బీఎడ్ భాషాశిక్షణ పూర్తిచేసిన వారికి అన్యాయం
- ఏపీ తరహాలో పేపర్-2ఏ నిర్వహణకు వేడుకోలు



హైదరాబాద్, మార్చి 9 (నమస్తే తెలంగాణ) : లాంగ్వేజ్ పండిట్ కాబోయే టీచర్లకు 'టెట్' తంటాలు తప్పడం లేదు. టెట్‌లో తమకు సంబంధం లేని సబ్జెక్టులు, ప్రశ్నలను ఎదుర్కోవాల్సి ఉండటం అభ్యర్థులను కలవరపెడుతున్నది. అవసరం లేకున్నా.. ఉపయోగపడకున్నా గణితం సహా పలు సబ్జెక్టులను అభ్యర్థులు అదనంగా చదవాల్సి వస్తుంది. ఇవి భారంగా పరిణమించగా.. వీటిపై అవగాహన లేక అనేక మంది అభ్యర్థులు టెట్‌లో క్వాలిఫై కాలేకపోతున్నారు. ఉపాధ్యాయ కలను సాకారం చేసుకోలేకపోతున్నారు. ప్రత్యేకించి బీఎడ్ భాషాశిక్షణను పూర్తిచేసిన వారికి ఈ విధానంతో పూడ్చలేని అన్యాయం జరుగుతున్నది. ప్రభుత్వం, విద్యాశాఖ స్పందించి ఏపీ తరహాలో టెట్‌లో ప్రత్యేకంగా పేపర్ -2ఏ ను నిర్వహించాలని అభ్యర్థులు, ఉపాధ్యాయ సంఘాలు కోరుతున్నాయి.

అసంబద్ధ విధానం..

బీఎడ్ పూర్తిచేసిన వారికి నిర్వహించే టెట్ పేపర్ -2లో మొత్తం నాలుగు విభాగాలుంటాయి. మొదటి విభాగంలో చైల్డ్ డెవలప్‌మెంట్ అండ్ పెడగాజీ, రెండో విభాగంలో మొదటిభాష, మూడో విభాగంలో ఇంగ్లిష్ ప్రశ్నలిస్తారు. ఇవి అందరికి కామన్‌గా ఉంటాయి. ఇక కీలకమైన నాలుగో విభాగంలో గణితం, సైన్స్‌లకు కలిపి ఒక పేపర్, సోషల్ స్టడీస్‌కు ఒక పేపర్‌కు మాత్రమే పరీక్షలు నిర్వహిస్తారు. ఈ విధానంతో బీఎడ్‌ను తెలుగుతో పూర్తిచేసిన వారు గణితం, ఫిజికల్‌సైన్స్, సాంఘికశాస్త్రం, జీవశాస్త్రం సబ్జెక్టులను చదవాల్సి వస్తుంది. భాషా పండిత అభ్యర్థులు ఈ 60 ప్రశ్నలను ఛేదించేందుకు తిప్పలుపడుతున్నారు. జీవశాస్త్రం అభ్యర్థులు గణితం, ఫిజికల్‌సైన్స్‌ల ప్రశ్నలను చదవాల్సి వస్తున్నది. ఈ అసంబద్ధ విధానాన్ని తొలగించాలని అభ్యర్థులు కోరుతున్నారు.

ఏపీలో ఇలా..

ఈ అనాయాన్ని సరిదిద్దేందుకు మన పక్కనే ఉన్న ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రత్యేక చొరవ తీసుకొన్నది. ఈ మేరకు ఇటీవలే నిర్వహించిన టెట్ -2024 నోటిఫికేషన్‌లో మార్పులు చేసింది. అక్కడ టెట్ -పేపర్ -2లో మూడు రకాల సబ్జెక్టులకు సంబంధించిన ప్రశ్నలిస్తున్నారు. గణితం, సైన్స్ వారికి ఒక పేపర్, సాంఘికశాస్త్రం ఒక పేపర్, తెలుగు, ఉర్దూ, హిందీ, ఇంగ్లిష్, కన్నడ, ఒడియా, తమిళ్, సంస్కృతం పేపర్లకు మరో పేపర్‌ను అమలుపరుస్తున్నారు. దీంతో ఆయా సబ్జెక్టుల నుంచే 60 ప్రశ్నలిస్తున్నారు. భాషాపండిత పోస్టులకు పోటీపడే వారికి ఈ విధానంతో ఉపశమనం కలుగుతున్నది. ఇదే తరహా విధానాన్ని మన దగ్గర అమలుచేయాలని అభ్యర్థులు కోరుతున్నారు.

60 మార్కులకు తెలుగు ప్రశ్నలే ఇవ్వాలి

"భాషాపండితులకు 60 మార్కులకు ఇతర సబ్జెక్టులకు సంబంధించిన ప్రశ్నలిస్తున్నారు. గణితం, ఫిజికల్‌సైన్స్, జీవశాస్త్రం వంటి సబ్జెక్టుల ప్రశ్నలివ్వడంతో మాకు అన్యాయం జరుగుతున్నది. ఏపీలో అమలుచేస్తున్నట్టుగా టెట్‌లో మార్పులు చేసి, ఈ 60 మార్కులకు తెలుగు ప్రశ్నలే ఇవ్వాలి. – సంతోష్‌కుమార్, అభ్యర్థి

ప్రత్యేకంగా పేపర్-2ఏను నిర్వహించాలి

"టెట్‌లో తమకు సంబంధం లేని ప్రశ్నలిస్తుండటంతో భాషాపండితుల అభ్యర్థులకు అన్యాయం జరుగుతున్నది. 150మార్కుల్లో 60 మార్కులకు భాషలకు సంబంధం లేని ప్రశ్నలిస్తున్నారు. ఇది అన్యాయం. ఏపీలో భాషాపండిత అభ్యర్థుల కోసం 2018లోనే ప్రత్యేకంగా పేపర్ -2ను నిర్వహిస్తున్నారు. ఇందుకోసం అక్కడి ప్రభుత్వం జీవో -25ను జారీచేసింది. రాష్ట్రంలోని అభ్యర్థులను దృష్టిలో ఉంచుకొని, ప్రత్యేకంగా పేపర్ -2ఏను నిర్వహించాలి. – తిరుమల కాంతి కృష్ణ, ఆర్‌యూపీపీ తెలంగాణ

పారిశుద్ధ్య కార్మికులను పర్మినెంట్ చేయరా?

- టీఎస్ ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు వంగపల్లి

ఆలేరు, మార్చి 9 : రాష్ట్ర ప్రభుత్వం పారిశుద్ధ్య కార్మికులను పర్మినెంట్ చేయకపోవడం బాధాకరమని టీఎస్ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు వంగపల్లి శ్రీనివాస్ మాదిగ అన్నారు. దేశాన్ని శుభ్రంగా ఉంచడంలో పారిశుద్ధ్య కార్మికుల పాత్ర మరువలేనిదని కొనియాడారు. మున్సిపాలిటీల్లో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికులు మ్యాన్‌హోల్స్‌లో దిగి ఊపిరాడక చనిపోయిన సందర్భాలు అనేకం ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం ఆయన యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరులో మీడియాతో మాట్లాడారు. విద్యుత్తు, విద్య, వైద్యం, మైనింగ్ తదితర శాఖల్లో పనిచేస్తున్న ఔట్ సోర్సింగ్, కాంట్రాక్ట్ ఉద్యోగులను పర్మినెంట్ చేస్తున్న ప్రభుత్వం పారిశుద్ధ్య కార్మికులను విస్మరించడం బాధాకరమని అన్నారు. కార్మిక చట్టాల ప్రకారం పారిశుద్ధ్య కార్మికులకు అధునాతన పరికరాలు ఇవ్వాలని, వాటి ద్వారానే పనులు చేయించాలని కోరారు. మున్సిపాలిటీలో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికుల్లో అత్యధిక శాతం మాదిగలేనని, అందుకే ప్రభుత్వాలు చిత్తశుద్ధి చూపడం లేదని విమర్శించారు.

కళ్యాణమస్తు

..మీ జీవిత భాగస్వామి ఎంపికలో ఆత్మీయ బంధువు

శ్రీ సౌభాగ్య మ్యారేజ్ బ్యూరో

రెడ్డి వధూవరులకు ప్రత్యేకంగా చూడబడును మరియు అన్ని కులముల పెండ్లి సంబంధములకు సంప్రదించండి:
16 Year's Experience
Dr. Smt. Konala Bhagyalakshmi Reddy, Astrologer,
Ex:Telangana Marriage Bureau Association.
H.O.: షాప్ నెం.48, HMDA కాంప్లెక్స్, తార్నాక, హైదరాబాద్
B.O.: Opposite Sai Baba Temple, Dilsukhnagar,
Whatsapp: 9866044439
మాల, మాదిగ స్పెషల్

వధువు కావలెను	వరుడు కావలెను
★మాల:28 Yrs, 5'9", B.Tech, (IT) సాఫ్ట్‌వేర్, 22 Lakhs P/A వరుడికి తగిన వధువు కావలెను. 7207930999	★మాల:27 Yrs, 5'4", B.Tech సాఫ్ట్‌వేర్, 12 Lakhs P/A, వధువుకు తగిన వరుడు కావలెను. 7207930999
★మాదిగ:29 Yrs, 5'6", B.Com., బిజినెస్, 5 Lakhs P/M ప్రాపర్టీ 20 Cr. వరుడికి తగిన వధువు కావలెను. 9248064777	★మాదిగ:26 Yrs, 5'4", M.Tech సాఫ్ట్‌వేర్, 10 Lakhs P/A వధువుకు తగిన వరుడు కావలెను. 9248064777
★మాల:31 Yrs, 5'8", B.E, Govt. Job. AE, 2 Lakhs P/M వరుడికి తగిన వధువు కావలెను. 9246960888	★మాల:24 Yrs, 5'2", B.Tech, సాఫ్ట్‌వేర్, 6 Lakhs P/A వధువుకు తగిన వరుడు కావలెను. 9246960888
★మాదిగ:32 Yrs, 5'11", MS, USA సాఫ్ట్‌వేర్, 130K, I 140, వరుడికి తగిన వధువు కావలెను. 9030315599	★మాదిగ:27 Yrs, 5'2", MBA, HR, Hyd, 30,000/- P/M గల వధువుకు తగిన వరుడు కావలెను. 9030315599
★మాల:29 Yrs, 5'7", B.Tech., (IIT) సాఫ్ట్‌వేర్, 24 Lakhs PA వరుడికి తగిన వధువు కావలెను. 9701960229	★మాల:29 Yrs, 5'6", MBBS (PG) వధువుకు తగిన వరుడు కావలెను. 9701960229
★మాదిగ:33 Yrs, 6 Ft, B.Tech, సాఫ్ట్‌వేర్, 25 Lakhs P/A వరుడికి తగిన వధువు కావలెను. 9248064777	★మాదిగ:31 Yrs, 5'3", B.Tech, MS, Australia వధువుకు US/India Australia, Canada వరుడు కావలెను. 9248064777
★మాల:30 Yrs, 5'10", M.Tech, (IIT), సాఫ్ట్‌వేర్, 25 Lakhs P/A వరుడికి తగిన వధువు కావలెను. 9246960888	★మాల:30 Yrs, 5'4", B.Tech, MS, USA గల వధువుకు USA వరుడు కావలెను. 9246960888
★మాదిగ:31 Yrs, 5'5", BE, సెంట్రల్ గవర్నమెంట్ జాబ్, 50,000/- PM వరుడికి తగిన వధువు కావలెను. 9030315599	★మాదిగ: 30 Yrs, 5'3", MBA సాఫ్ట్‌వేర్, 12 Lakhs P/A గల వధువుకి తగిన వరుడు కావలెను. 9030315599
★మాల:31 Yrs, 5'11", MBBS, MD, Doctor, Hyd, 21 Lakhs P/A వరుడికి తగిన వధువు కావలెను. 9701960229	★మాల:30 Yrs, 5'4", B.Tech, సాఫ్ట్‌వేర్, 35,000/- PM వధువుకు తగిన వరుడు కావలెను. 9701960229
★2వ పెళ్లి-మాదిగ:36 Yrs, 5'9" MBBS, MD, గవర్నమెంట్ డాక్టర్ 12 Lakhs P/A వరుడికి Any వధువు కావలెను. 7207930999	★2వ పెళ్లి-మాదిగ:27 Yrs, 5'7", Inter, ప్రాపర్టీ 50 Lakhs, వధువుకి తగిన వరుడు కావలెను. 7207930999

మన ముదిరాజ్ మ్యాట్రిమోని.Com

Bhumaiah

ముదిరాజ్ వధూవరుల వివాహ పరిచయ వేదిక మార్చి 31 (ఆదివారం) సీతాఫల్‌మండి మల్టీ పర్పస్ ఫంక్షన్ హాల్, సురేష్ థియేటర్ ఎదురుగా, సీతాఫల్‌మండి, సికింద్రాబాద్ నందు నిర్వహించబడును.
రిజిస్ట్రేషన్ ఫీజు: 500/-
Ph: 9985555136/9985555036/9014342767
www.manamudirajmatrimony.com

కళ్యాణ వేదికలు

★ T.Bhoom Reddy Marriage Bureau for Local, Abroad Matches. Cont: H-13/1, Near Ahobilamutt, D.D.Colony, Hyd. Ph: 040-27425273, 8790123939, 9347225273

వధువు కావలెను

★ రెడ్డి/లేట్ మ్యారేజ్: 34 Yrs, నెలకు లక్ష రూపాయల ఆదాయం, Hydలో సొంత ఇల్లు, కోట్ల ప్రాపర్టీ గల హైదరాబాద్ వరుడికి ఓన్లీ తెలంగాణ వధువు కావలెను. డైవర్సీ/విడో OK కుల, కట్నం ప్రసక్తి లేదు. డైరెక్ట్ ఫోన్: 7989079290

4 లైన్ల ప్రకటనకు 500/- (+GST అదనం)
ప్రతి అదనపు లైనుకు 125/-
98480 77857

ఖానాపూర్ మున్సిపల్ కార్యాలయం ఎదుట ఖాళీ బిందెలు, బకెట్లతో నిరసన తెలుపుతున్న డబుల్ బెడ్రూం ఇండ్లవాసులు

మంచినీటి కోసం ఖాళీ బిందెలతో నిరసన

- ఖానాపూర్ మున్సిపాలిటీ ఎదుట బైఠాయింపు

ఖానాపూర్, మార్చి 9 : ఆదిలాబాద్ జిల్లా ఖానాపూర్‌లో మంచినీటికి కటకట నెలకొన్నది. దీంతో స్థానికులు శనివారం మున్సిపల్ కార్యాలయం ఎదుట ఖాళీ బిందెలు, బకెట్లతో నిరసనకు దిగారు. కుమ్రంభీం కాలనీ వద్ద దాదాపు పదికిపైగా బ్లాకుల్లో 400 కుటుంబాలు డబుల్ బెడ్రూం ఇండ్లల్లో నివాసం ఉంటున్నాయి. వీటికి రెండు బోర్లు ఉండగా.. వీటి ద్వారానే మంచినీరు సరఫరా అవుతున్నది. వారం రోజుల క్రితం ఒక బోరు పాడైందని, దీంతో దాదాపు 200 కుటుంబాలకు నీటి సరఫరా కావడం లేదని స్థానికులు తెలిపారు. వేసవికి ముందే నీటి కష్టాలు తీవ్రమైనట్టు ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు స్పందించి నీటిని సరఫరా చేయాలని కోరుతున్నారు. దాదాపు గంటకుపైగా ఆందోళన నిర్వహించగా.. మున్సిపల్ చైర్మన్ సత్యం, వైస్ చైర్మన్ సంతోష్ అక్కడికి చేరుకుని రెండు రోజుల్లో సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. వాటర్ ట్యాంకర్ల ద్వారా పట్టణంలోని 12 వార్డులతోపాటు డబుల్ బెడ్రూం ఇండ్ల వద్దకు నీటిని సరఫరా చేయిస్తామని భరోసా ఇవ్వడంతో ఆందోళన విరమించారు.

బోగస్ సర్టిఫికెట్ల ముఠా గుట్టురట్టు

జగిత్యాల కలెక్టరేట్, మార్చి 9: ఓ యువకుడి పాస్‌పోర్ట్ వెరిఫికేషన్‌లో నకిలీ సర్టిఫికెట్ల ముఠా గుట్టు రట్టయింది. శనివారం జగిత్యాలలో ఎస్పీ సన్‌ప్రీత్‌సింగ్ వెల్లడించిన వివరాల ప్రకారం.. జగిత్యాల జిల్లా ధర్మపురి మండలం జైన గ్రామానికి చెందిన కొడిదెల మహేశ్ గల్ఫ్‌కు వెళ్లే ప్రయత్నాల్లో ఉన్నాడు. 9వ తరగతి చదివిన అతను టెన్త్ సర్టిఫికెట్ ఉంటేనే పాస్‌పోర్ట్ వస్తుందని అదే గ్రామానికి చెందిన కే. చంద్రయ్య అలియాస్ చందును కలిశాడు. చందు మహేశ్‌ను కరీంనగర్‌లో ఉండే తన బంధువు బత్తినోజు రజిత వద్దకు తీసుకెళ్లాడు. సర్టిఫికెట్‌కు రూ.30 వేలు అడగ్గా వెంటనే ఫోన్‌పే చేసి, ఫొటో ఇచ్చాడు. 27 రోజుల తర్వాత ఓపెన్ స్కూల్‌లో పదోతరగతి చదివినట్టుగా నకిలీ సర్టిఫికెట్‌ను మహేశ్‌కు ఇచ్చింది. సదరు సర్టిఫికెట్‌తో మహేశ్ పాస్‌పోర్టుకు దరఖాస్తు చేసుకున్నాడు. వెరిఫికేషన్‌కు వచ్చిన ధర్మపురి ఎస్‌బీ హెడ్‌కానిస్టేబుల్ నర్సింగరావు సర్టిఫికెట్ నకిలీదని గుర్తించి పోలీసుల కు ఫిర్యాదు చేశారు. కేసు దర్యాప్తు చేపట్టిన ప్రత్యేక బృందం రజిత-శ్రావణ్‌కుమార్‌లు సూత్రధారులని గుర్తించారు. వారిని విచారిస్తే నకిలీ సర్టిఫికెట్ల దందా వెలుగు చూసింది.హైదరాబాద్‌లో ఓ ప్రైవేట్ కంపెనీలో పనిచేస్తుండగా రజితకు జస్ట్ డయల్ ద్వారా వెస్ట్ బెంగాల్‌లో ఉంటున్న రబీరాయ్‌తో పరిచయమైంది. నకిలీ సర్టిఫికెట్లు తయారు చేసి ఇస్తానని రబీరాయ్ తెలుపడంతో రజిత-శ్రావణ్‌కుమార్ ఈ దందాకు తెరలేపారు. కావాల్సిన వారి వివరాలు, ఫొటోలను రజిత రబీరాయ్‌కి వాట్సాప్ చేస్తుంది. సర్టిఫికెట్లను రబీరాయ్ కొరియర్ ద్వారా రజితకు పంపిస్తాడు. రజిత డబ్బును రబీరాయ్ తల్లి లక్ష్మీరాయ్‌కు ఫోన్ పే ద్వారా చెల్లిస్తుంది. ఇప్పటివరకు రూ.15.41 లక్షలు పంపారు. ఈ కేసులో రజిత, శ్రావణ్‌కుమార్, చందు, మహేశ్‌ను అరెస్ట్ చేసి, 395 నకిలీ సర్టిఫికెట్లు, ల్యాప్‌టాప్, సీపీయూ, రూ.25 వేలు, ఐదు సెల్‌ఫోన్లు, బైక్ స్వాధీనం చేసుకున్నారు. ప్రధాన నిందితులు రబీరాయ్,లక్ష్మీరా య్ పరారీలో ఉన్నారని ఎస్పీ తెలిపారు.

యథేచ్ఛగా ఇసుక అక్రమ రవాణా

మిడ్జిల్, మార్చి 9 : వే బిల్లు పేరిట మహబూబ్‌నగర్ జిల్లా మిడ్జిల్ మండలంలోని అయ్యవారిపల్లిలో ఇసుకను అక్రమంగా తరలిస్తున్న టిప్పర్లను శనివారం గ్రామస్థులు, అఖిలపక్ష నాయకులు అడ్డుకున్నారు. ఒక ట్రిప్పునకు అనుమతి తీసుకొని ఆ చలానాతో 5 నుంచి 10 ట్రిప్పులు తరలిస్తున్నారని మండిపడుతున్నారు. టీఎస్ఎండీసీ అధికారులు కాకుండా మహబూబ్‌నగర్ జిల్లా దవాఖాన కాంట్రాక్టర్ వద్ద పని చేసే కార్మికుడు గౌస్‌ను వేబిల్లులు ఇవ్వడంతో రైతులు నిలదీశారు. వే బిల్లు బుక్‌ను మైనింగ్ ఏడీ ఇచ్చారని చెప్పడంతో అధికారుల పని తీరు తేటతెల్లమైంది. తహసీల్దార్ రాజునాయక్ ఆదేశాల మేరకు ఆర్ఐ అంబిక వేబిల్లు బుక్‌ను స్వాధీనం చేసుకొని 20 టిప్పర్లు, హిటాచీని క్వారీ నుంచి పంపించారు.

అల్లుడిని కాపాడి.. కొడుకును పోగొట్టుకున్న తండ్రి

గోదావరి నదిలో పుణ్యస్నానాలు ఆచరిస్తుండగా ఘటన

ముప్కాల్/మాక్లూర్, మార్చి 9: నీటిలో కొట్టుకుపోతున్న కొడుకు, మేనల్లుడిని కాపాడే ప్రయత్నంలో ఓ వ్యక్తి కొడుకును కోల్పోయా డు. ఈ ఘటన నిజామాబాద్ జిల్లా మెండోరా మండలం పోచంపాడ్ వద్ద శనివారం జరిగిం ది. మాక్లూర్ మండలంలోని గుత్ప వడ్డెర కాలనీకి చెందిన మక్కుల్‌రెడ్డి కుటుంబ సభ్యులతో శనివారం గోదావరి నదికి వచ్చారు. మక్కుల్‌రెడ్డితోపాటు ఆయన కొడుకు మహేశ్ (25), మేనల్లుడు దండుగుల శ్రీనివాస్ నదిలోకి దిగారు. నీటి ప్రవాహంలో కొడుకు, మేనల్లుడు కొట్టుకుపోవడం గమనించిన మక్కల్‌రెడ్డి వారిని కాపాడే ప్రయత్నం చేయగా శ్రీనివాస్ బయటపడగా.. మహేశ్ నీటి ప్రవాహంలో కొట్టుకుపోయాడు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని గజ ఈతగాళ్ల సాయంతో గాలించి మహేశ్ మృతదేహం వెలికి తీశారు. దీంతో కుటుంబ సభ్యుల రోదనలు మిన్నంటాయి.

మన ఘన చరిత్రను ముందు తరాలకి తెలియచేద్దాం
ఈ నెల 15న బ్రహ్మాండమైన విడుదల

సంధ్య 70 ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND

SVC ఈశ్వర్ 70 ఎంఎం ఏ/సి- అత్తాపూర్
ఇంద్రనాగేంద్ర కంప్లెక్స్-కర్మన్‌ఘాట్
శ్రీరాములు 70 ఎంఎం ఏ/సి-మూసాపేట్
లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట్
మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట్
తాక్ఘ్యారి కాంప్లెక్స్ - ఇ.సి.ఐ.ఎల్
గోకుల్ 70 ఎంఎం ఏ/సి- ఎర్రగడ్డ
సంపూర్ణ 70 ఎంఎం ఏ/సి- వనస్థలిపురం
రంగ 70 ఎంఎం ఏ/సి- జీడిమెట్ల
SVC సంగీత 70 ఎంఎం ఏ/సి- ఆర్.సి.పురం
SVC శివశక్తి 70 ఎంఎం ఏ/సి- కాప్రా
శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట
శ్రీ సాయిరామ్ 70 ఎంఎం ఏ/సి- మల్కాజ్‌గిరి
శ్రీకృష్ణ 70 ఎంఎం ఏ/సి- ఉప్పల్
నర్తకి 70 ఎంఎం ఏ/సి- అల్వాల్
సాయిపూజ 70 ఎంఎం ఏ/సి- సూరారం
స్వప్న 70 ఎంఎం ఏ/సి- కాటేదాన్
లక్ష్మి 70 ఎంఎం ఏ/సి-శంషాబాద్

ప్రసాద్ - ఎన్.టి.ఆర్.గార్డెన్స్
ఎఎంబి - గచ్చిబౌలి
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట
PVR నెక్సస్ మాల్ - కూకట్‌పల్లి
PVR ఆర్.కె - బంజారాహిల్స్
PVR ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్
PVR గలేరియా - పంజాగుట్ట
PVR ఐకాన్ - హైటెక్ సిటీ
PVR పివిఆర్ - ఎర్రమంజిల్
PVR పివిఆర్ - మూసారంబాగ్
PVR ప్రెస్టన్ ప్రైమ్ - గచ్చిబౌలి
PVR ATRIUM మాల్ -గచ్చిబౌలి
PVR ఎస్2 ఎ/సి - మల్లాపూర్
INOX ఐనాక్స్ - బంజారాహిల్స్
INOX ఎం.పి.మాల్ - కాచిగూడ
INOX జి.ఎస్.ఎమ్ - మదీనాగూడ
INOX సత్వనెక్లిస్ మాల్స్ - కవాడిగూడ
INOX అశోక ఎ/సి - వై.జంక్షన్
Cinépolis లులు మాల్ - కూకట్‌పల్లి
Cinépolis CCPL - మల్కాజ్‌గిరి
Cinépolis మంత్రామాల్ - అత్తాపూర్
Cinépolis సుధ - శాలిబండ
Cinépolis డి.ఎస్.ఎల్. - ఉప్పల్
ఎఎఎ - అమీర్‌పేట్
సినీమార్ట్ - ఆర్.సి.పురం
సినీప్లానెట్ ఎ/సి - కొంపల్లి
సినీ స్క్వేర్ - ఉప్పల్
ఏషియన్‌రాధిక - కాప్రా
ఎంక్యూబ్ - అత్తాపూర్
ఎం.జె.ఆర్ - నారపల్లి
మీరజ్ సినిమాస్ - దిల్‌సుఖ్‌నగర్
మీరజ్ సినిమాస్ - ఐడిపిఎల్
మీరజ్ సినిమాస్ - చందానగర్
లక్ష్మీనరసింహ - మియాపూర్
రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి
GPR జిపిఆర్ - కూకట్‌పల్లి
MOVIETIME ప్లాటినమ్ - అమీర్‌పేట్
MOVIETIME ప్లాటినమ్ - గచ్చిబౌలి
MOVIETIME స్కైమాల్ - సనత్‌నగర్
TIVOLI టివోలి - సికింద్రాబాద్
విజయలక్ష్మి - ఎల్‌బినగర్
శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
షాహెన్‌షా - చింతల్
AMR ఎఎంఆర్ - మౌలాలి
జెపి ఎ/సి - చందానగర్

మరియు మీ అభిమాన థియేటర్లలో | BHUVANESHWARI PICTURES